# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 21 మార్చి ,2024,పేజీలు 08


## నగదు, మద్యం, కానుకల అక్రమ రవాణా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు .. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల అక్రమ రవాణాను నియంత్రించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి ఎక్స్ రోడ్ చెక్ పోస్ట్, రేపల్లె వాడ అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ల వద్ద జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్ . పి. సురేష్ కుమార్ తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, 26న నామినేషన్ల పరిశీలిన, 29న నామినేషన్ల ఉపసంరహణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాహనాల తనిఖీ సమయంలో ప్రతి అంశాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సరైన ఆధారాలు లేకుండా 50 వేల రూపాయలకు మించి తరలించినట్లయితే అట్టి నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ శాఖ అధికారులకు అప్పగించాలని, 10 లక్షల రూపాయలకు మించి తరలించినట్లయితే ఆదాయ పన్ను శాఖ అధికారులకు సమాచారం అందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి పూర్తి ఆధారాలతో జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ సెల్ నందు సంప్రదించినట్లయితే వివరాలు పరిశీలించి నిబంధనల మేరకు నగదు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెక్ పోస్టుల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఐదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి20, సూర్య మేజర్ న్యూస్ :**

లోక సభ ఎన్నికలలో పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల తహశిల్దార్ శ్రీనివాస్, మున్సివల్ కమీషనర్ సి.హెచ్. సతీష్ సి.ఐ. ఆకుల అశోకలతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ర్యాలీలో పాల్గొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలు 2024లో భాగంగా మే 19వ తేదీన జరుగనున్న పోలింగ్లో వయస్సు అర్హత ఉండి ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకొని అభివృద్ధికి పాటుపడే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో స్వీప్లో భాగంగా వాక్ టు పోలింగ్ బూత్, ఓటు వినియోగం, ప్రాముఖ్యత తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 1, 2024 వరకు 18 సం?లు వయస్సు నిండే ప్రతి ఒక్కరు ఏప్రిల్ 15వ తేదీ లోగా తమ వివరాలు నమోదు చేసుకొని నూతన ఓటరు కార్డు పొందాలని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి కుల,మత, వర్గ, ప్రాంతాల వివక్ష లేకుండా, ప్రలోభాలకు గురి కాకుండా పోలింగ్ రోజున నిష్పక్షపాతంగా,నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే టోల్ఫ్రీ సం. 1960, సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ఓటర్లు తాము ఓటు వేయడమే కాకుండా తమ పరిసర ప్రాంతాల వారు, బంధువులు, స్నేహితులు ఓటు హక్కు వినియోగించుకునే అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించిన ఆట-పాట అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నస్పూర్ ఎస్.ఐ.రవికుమార్,స్వీప్ సమన్వయకర్త రాంచందర్,బూత్ స్థాయి సూపర్వైజర్లు,బూత్ స్థాయి అధికారులు,అశ కార్యకర్తలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



వివరాలు2లో

## ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమైనది

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



వివరాలు 6లో

# అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**ఆదిలాబాదు బ్యూరో,మార్చి20,సూర్య మేజర్ న్యూస్ :**

అనుమానాస్పద లావాదేవీలపై ఎప్పటి కప్పుడు నిఘా ఉంచి గుర్తించాలని బుదవారం జిల్లా పాలనాధికారి తన ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలసి ఇంటెలిజెంట్,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు,బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాభై వేల నుంచి పది లక్షల మధ్య డబ్బుల లావాదేవీలు జరిగితే కచ్చితంగా రసీదు ఉండాలని పేర్కొన్నారు. 10,లక్షల పైన లావాదేవీలు ఉంటే ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో ఏటీఎంల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. లాకర్స్‌లో గోల్డ్‌ను పర్యవేక్షించి, క్యాష్ జెనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ పోర్టల్లో (ఈఎస్ఎంఎస్ )నమోదు చేయాలని ఎన్నికల పారదర్శకత నిర్వహణలో భాగంగా ఎన్నికల నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీముల నిఘా, పర్యవేక్షణలో పట్టుకున్న డబ్బు, మద్యం, బంగారం, డ్రగ్స్ విలువైన వస్తువుల వివరాలను పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా,ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేర కుఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధులు నిర్వహించాలని అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓలు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు వందశాతం చేయాలని,పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హోం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డిలను ఇంటింటికి అందజేయాలన్నారు.





జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసిన వివరాలతో కూడిన నివేదిక, రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ సరిగా చేయాలనీ, అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యామలాదేవి , ఏఎస్‌డిఎస్పీ జీవన్ రెడ్డి, ఎక్సైజ్,ఎల్డీఎం,బ్యాంకర్లు,ఎలక్షన్‌సూపర్డెంట్‌తదితరులు పాల్గొన్నారు.

### పున: ప్రారంభమైన

# కోనేరు నిత్య అన్నదాన సత్రం



**కాగజ్ నగర్ టౌన్,మార్చి20,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల కోనేరు నిత్యానదాన సత్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్నదానం నిలిపి వేసిన అనంతరం బుధవారం నిత్యాన్నదాన సత్రంను వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రామాదేవి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి వచ్చిపోయే ప్రజలు ప్రయాణికులకు ఒక పూట భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో ఎన్నికల అనంతరం నిత్యాన్నదాన సత్రాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వ్యాపారాలు రాజకీయ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీని పరామర్శించిన జాన్సన్ నాయక్

**ఇంద్రవెల్లి, మార్చి20,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మిలింద్ నగర్ కు చెందిన ఎంపీటిసి ఆశా బాయి భర్త మనోహర్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారన్న విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి భూక్యా జాన్సన్ నాయక్ బుదవారం వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలు తెలుసుకొన్ని కుటుంబీకులు ధైర్యంగా ఉండాలన్ని సూచించారు. వారివెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వున్నారు.



# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**శ్రీరాంపూర్, మార్చ్ 20, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి అని నస్పూర్ పరిధిలోని పట్టణ ప్రజలకు, ఓటు హక్కు అవగాహన కల్పించుట కొరకు, అవగాహన ర్యాలీ కార్యక్రమము ను బుధవారము రోజున ఉదయమ్ము సి సి సి కార్నర్ నుండి మనోరంజన్ సేవా భవన్ నస్పూర్ కాలనీ వరకు ర్యాలీ తీయడము జరిగినది. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధ్యక్షతన, వడాల రాములు ఆర్ డి ఓ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, నస్పూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సతీష్, సీఐ ఆకుల అశోక్ లతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ ర్యాలీ జెండాను ఊపి ప్రారంభించినారు. అనంతరం అందరూ ర్యాలీలో పాల్గొని మానవహారం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు 2024లో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్లో వయసు అర్హత ఉండి, ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కును వినియోగించుకొని అభివృద్ధికి పాటుపడి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో స్విప్ లో భాగంగా వాక్ టూ పోలింగ్ బూత్, ఓటు వినియోగం ప్రాముఖ్యత తెలియజేసేందుకు




జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 1, 2024 వరకు 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 15వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకొని నూతన ఓటర్ కార్డు పొందాలని తెలిపారు. జిల్లాల్లో దివ్యాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి కుల మత వర్గ ప్రాంతాల వివక్ష లేకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పోలింగ్ రోజున నిస్పక్షపాతంగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే టోల్ ఫ్రీ నెంబరు 1950 ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ఓటర్లు తమ ఓటు వేయడమే కాకుండా తమ పరిసర ప్రాంతాల వారు, బంధువులు, స్నేహితులు, ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి కళాకారులు ప్రదర్శించిన ఆటపాట అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నస్పూర్ ఎస్సై రవికుమార్, స్విప్ సమన్వయ కార్యకర్త రామచందర్, బూత్ స్థాయి సూపర్ వైజర్లు, బూత్ స్థాయి అధికారులు, ఆశా కార్యకర్తలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో 100 కోట్ల నిధులు తెచ్చాను- ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు

**మంచిర్యాల టౌన్,మార్చి 20,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల శాసనసభ సభ్యునిగా ఎన్నికైన వంద రోజుల్లోనే నియోజకవర్గం అభివృద్ధి కోసం సుమారు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు.బుధవారం తన నివాసంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేవలం వంద రోజుల్లోనే భారీగా నిధులు మంజూరు చేయించానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో మిగతా నిధులు నిలిచిపోయాయని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గములో సాగునీరు, తాగునీరు,మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశం సత్ఫలితాలు ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని చెప్పారు.పాటశాలల్లో తాగునీరు,మరిగుదొడ్ల నిర్మాణం ప్రహరిగొడ నిర్మాణం,విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చానని తెలిపారు.మంచిర్యాలలో అదనంగా రెండు రైలువే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గోదావరి పై వంతెన నిర్మాణం ఖచ్చితంగా జరుగుతుందని అయితే అది ముల్కల్ల ప్రాంతంలో నిర్మించే యోచనలో ఉన్నట్లు చెప్పారు.కాలేజ్ రోడ్ నుంచి అంతర్గాము వరకు బ్రిడ్జి నిర్మాణం కేవలం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు కోసమేనని నేను స్వార్థంతో కాకుండా ప్రజల సుదీర్ఘ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.మంచిర్యాల లో తాగునీరు సమస్య భవిష్యత్తులో ఉండబోదని ఆయన ధీమా వ్యక్తంచేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఓర్వలేని దివాకర్ రావు ఆటో డ్రైవర్లను రెచ్చకొట్టడం శోచనీయమన్నారు.ఆటో డ్రైవర్లకు తాను సొంతంగా జీవిత భీమా చేయించానని గుర్తు చేశారు.కాళేశ్వరం వల్ల మంచిర్యాల వరద ముంపుకు గురైతే కనీస సాయంగా పదివేలు కూడా ఇప్పించలేదని దివాకర్ రావుపై విమర్శలు చేసారు.తాను ఎమ్మెల్యే కాగానే కరకట్ట నిర్మాణంకు 270 కోట్లు మంజూరు చేయించానని వెల్లడించారు.అలాగే ఐబీ స్థలంలో ఎన్నికల కోడ్ ముగియగానే మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణం పనులు ఆరంభమవుతాయని అన్నారు.దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న డంప్ యార్డు సమస్య పరిష్కారం చూపానని సింగరేణి స్థలంలో డంప్ యార్డు ఏర్పాటు చేశామని తెలిపారు. సింగరేణి కార్మికులకు గత ప్రభుత్వం జారీ చేసిన ఇండ్ల పట్టాలను రద్దు చేసి స్థలంపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇస్తానని స్పష్టం చేశారు. తపాలపూర్ నుంచి లక్షెట్టిపేట చౌరస్తా వరకు నాలుగు లయిండ్ల రోడ్ మంజూరైందన్నారు.తరుగు పేరుతో రైతుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసిన సొమ్ము ఎవరి జేబులోకి వెళ్ళాయో ఎంపీ ఎన్నికల తర్వాత ప్రతి పైసా కక్కిస్తానని అన్నారు.అభివృద్ధి విషయంలో తాను రాజీపడపోనని తేల్చి చెప్పారు.చిత్తశుద్ధి ప్రజలకు మేలు చేయాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమేనని ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఈసమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బండారు సుధాకర్ ఇతర నేతలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అరికల హేమలత

**మంచిర్యాల టౌన్,మార్చి 20,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలోని ఆరో వార్డు కు చెందిన అరికెల హేమలతను మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించినట్టు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ వెల్లడించారు.ఈ సందర్భంగా అరికెల హేమలత మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖకు,మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత పటిష్టపరుచుటకు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యంగా అన్నారు. కాంగ్రెస్ మహిళా విభాగాన్ని క్రియాశీలకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తానని అన్నారు.




# పట్టణ పురవీధుల్లో పోలీస్ కవాతు

**మంచిర్యాల టౌన్,మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణ కేంద్రంలోని పురవీధులలో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బెల్లంపల్లి చౌరస్తా,మార్కెట్ ఏరియా, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ గుండా ఈ మార్చ్ సాగింది.ఈ సందర్భంగా డిసిపి అశోక్ కుమార్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించాలని కోరారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి కేంద్రం నుండి బలగాలు వచ్చాయని,ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఈ మార్చ్‌లో మంచిరాల ఏసిపి రత్నపురపు ప్రకాష్, పట్టణ సీఐ బన్సీలాల్,ట్రాఫిక్ సీఐ నరేష్,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేపీలో భారీగా చేరికలు

## - అనాధికాలంగా మన సంస్కృతిపై దాడి జరుగుతోంది - అర్జున్ ముండా - నరేంద్రమోడిని మళ్ళీ ప్రధానిని చేద్దాం - పాయల్ శంకర్ - నరేంద్రమోడీకి సరిలేరెవ్వరు - గోడం నగేష్



**ఆదిలాబాద్ రూరల్,మార్చి20,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశంలో కేంద్రమంత్రి అర్జున్ ముండా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువకులు, దాదాపు 500 మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అర్జున్ ముండా మాట్లాడుతూ మన దేశంలో మన సంస్కృతిపై అనాదిగా దండయాత్ర జరుగుతూనే ఉంది అని అన్నారు. మన సంస్కృతిని మన సాంప్రదాయాన్ని సమూలంగా నాశనం చేయాలని మొగులులు బ్రిటిష్ వాళ్ళు ఇతర దేశస్తులు వందల సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అదే పరంపరను కొనసాగిస్తూ దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు కూడా మన సనాతన ధర్మంపై దండయాత్ర కొనసాగిస్తూ ఉందని అన్నారు. దేశంలో రామరాజ్యం కావాలంటే మరోసారి మోడీనీ ప్రధానమంత్రి చేయాలి అని అన్నారు. ఈ దేశంలో ఆదివాసీల ఉనికికి ప్రమాదం ఏర్పడింది అని అన్నారు .కానీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అంతరించిపోతున్న ఆదివాసి తెగలను పునరావాసం కల్పిస్తూ ,ఆదివాసీ వీరులకు గుర్తింపును తెస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు.

### భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టడంలో మన వంతు ప్రయత్నం చేద్దాం

నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షమైన వాతావరణం ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో స్వర్ణ యుగం నడుస్తుంది అని అన్నారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని అంతర్గత, బహిర్గత శత్రువుల నుండి రక్షించే కాపాడే సత్తా కేవలం నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీకి ఉంది అని అన్నారు. అపార అనుభవం గల మన ఎంపీ అభ్యర్థి నగేష్ భారతీయ జనతా పార్టీలో చేరడం మన అందరి అదృష్టం అని అన్నారు. ఆయన రాజకీయ జీవితంలో వివిధ స్థాయిల్లో ఎంపీగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది అని అన్నారు. ఆయనను గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఆదిలాబాద్ ఎంపీ సీట్లు ఇద్దామని అన్నారు.

### నరేంద్ర మోడీ పాలనకు ఎవరు సరితూగరు

సుదీర్ఘ ఘన రాజకీయ ప్రస్థానంలో నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను ఇంతవరకు చూడలేదు అని బిజెపి ఎంపీ అభ్యర్థి గోడం నాగేష్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు . అయ్యన్నగారి భూమయ్య ,బ్రహ్మానంద్ ,అంకత్ రమేష్. ముస్తఫా అశోక్ మయూర్ చంద్ర సుహాసిని ,చిలుకూరి జ్యోతి సుభాష్ ,వేద వ్యాస్,రాందాస్ స్వామి, ప్రవీణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

గురువారం 21 మార్చి 29,2024

# నిర్దేశించిన లక్ష్యాలు సాధించినందుకు అభినందనలు



శ్రీరాంపూర్, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్: ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్కె 5 గని యందు 100 శాతం ఉత్పత్తి సాధించినందుకు, గని ఉద్యోగుల ను, అధికారులను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి బుధవారం ఆర్కే పై గని యందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించినారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న 24 భూగర్భ గనులలో రెండు భూగర్భ గనులు మాత్రమే తమ వార్షిక నిర్దేశిత లక్ష్యాలను సాధించగా, ఆ రెండు గనులు అవి శ్రీరాంపూర్ ఏరియా కే చెందిన ఆర్కే 5, ఆర్కె 6 గనులు కావడం, మన ఏరియాకే గర్వకారణం అన్నారు. రాబోవు ఆర్థిక సంవత్సరంలో కూడా ఉద్యోగులు నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్ల విషయంలో గని ఏజెంట్, మేనేజర్ సంసిద్ధంగా ఉండాలని కోరారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయడంలో గని ఉద్యోగులు అధికారులు తమ వంతు బాధ్యత నిర్వర్తించారని, గత మూడు సంవత్సరాలుగా తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఆర్కె-5 ముందుంటుంది అని అభినందించారు. గ్రూప్ ఏజెంట్ ఏ వి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల నిబద్ధత, ఉత్పత్తి లక్ష్య సాధనలో గుర్తింపు సంఘం తో పాటు అన్ని కార్మిక సంఘాల సంపూర్ణ సహకారంతోనే ఇదంతా సాధ్యం అయ్యింది అని హర్షం వ్యక్తం చేశారు. గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్కె- 5 గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టి కృషితో 11 నెలల 20 రోజుల్లోనే అధిగమించారన్నారు అని అన్నారు. అలాగే 2023-2024 ఉత్పత్తి లక్ష్యం 2 లక్షల 70 వేల టార్గెట్ ను మరొక పది రోజులు మిగిలి వుండగానే మార్చి 20 వ తేదీకి 2లక్షల 72వేల 500 టన్నులకు చేరుకోవటం కంపెనీ స్థాయిలో గర్వకారణం అన్నారు. 100 శాతం ఉత్పత్తి సాధించటమే కాక మెరుగైన ఓ.ఎం.ఎస్ శాతం సాధించినందుకు ఉద్యోగులను, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమములో గని రక్షణాధికారి ఇ.శివయ్య, పిట్ ఇంజినీర్ వి.రాధాకృష్ణ , గని సంక్షేమాధికారి బి.రణదీప్ గౌడ్, ఇతర అధికారులు, ఆర్కే5 గని పిట్ సెక్రటరీ జి నర్సింగరావు, ఏరియా సెక్రెటరి ఎం.ప్రసాదరెడ్డి,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థి జీవితం గొప్ప వరం

## - భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి
## - బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్
## - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'గెట్ టుగెదర్' కార్యక్రమం

బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్: డిగ్రీ విద్యార్థి జీవితం భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి గొప్ప వరం లాంటిదని బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ అన్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తన జీవితాన్ని ఉదహరించారు. బుధవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "గెట్ టుగెదర్" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల బీఏ బీకాం బీఎస్సీ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యతోపాటు అవసరమైన వినోదం, క్రీడోల్లాసం కూడా కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ అన్ని రకాల విద్యా సంబంధిత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీలత మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డిగ్రీ మూడు సంవత్సరాల విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ గెట్ టుగెదర్ కార్యక్రమం ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య సాగింది. పలు సాంస్కృతిక సినిమా పాటలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి



నేరడిగొండ మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్ మండలంలోని దర్భాతండా గ్రామంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే లో భాగంగా గర్భిణీ స్త్రీలకు పిల్లలలో రక్తహీనత వారు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారం గురించి అంగన్వాడి సూపర్వైజర్ మంజుల మాట్లాడారు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి పోషక విలువలు కల ఆహారం తీసుకోవాలని అన్నారు బాలింతలు అంగన్వాడి కేంద్రాలలో ఒక పూట సంపూర్ణ భవనం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆర్ బి ఎస్ కే టీ వారు గ్రామ పెద్దలు కిషోర్ బాలికలు తల్లులు అంగన్వాడి టీచర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నేరడిగొండ మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్ మండలంలోని కుంటాల గ్రామంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పనులలో భాగంగా రైతు రామోజీ వ్యవసాయ భూమిలో కందకాలు తవ్వుతూ కట్టలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ వీర్ ఏపీవో వసంత్ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# పర్యావరణ కాలుష్యం

## - పంటల్లో రసాయనిక మందుల వినియోగంతో
## - కనుమరుగవుతున్న పిట్టలు - అటవీ క్షేత్ర అధికారి ఏ.సుభాష్

బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్: ప్రపంచ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని బాలుర సీ ఓ ఈ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పిచ్చుకల సంఖ్య తగ్గిపోవడానికి గల



కారణాలపై విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బెల్లంపల్లి అటవీ క్షేత్ర అధికారి ఏ.సుభాష్ మాట్లాడారు. పంటల్లో రసాయనిక ఎరువుల వినియోగం రోజురోజుకు పెరిగిపోతుంది అన్నారు. పర్యావరణ కాలుష్యం పెరిగిపోవడంతో, రేడియేషన్ ప్రభావంతో పిట్టలకు కిడ్నీలు చెడిపోయి, అనారోగ్య సమస్యలు ఏర్పడి అవి చనిపోతున్నాయి అన్నారు. పిట్టలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని పంటల్లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని రేడియేషన్ ప్రభావం వలన, ఇతరాతర ఆరోగ్య సమస్యల వల్ల వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నాయి అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు విద్యార్థులు చాటి చెప్పాలని కోరారు. పిట్టల పరిరక్షణకు చేయవలసిన చర్యల పై విద్యార్థులకు క్షేత్ర అధికారి వివరించారు. పిచ్చుకలు కానీ,ఇతర పక్షులు మనం వేసే పంటలపైన చల్లే క్రిమిసంహారక మందుల వల్ల మరియు పర్యావరణ కాలుష్యము వల్ల వాటి యొక్క కిడ్నీలు చెడి పోయి చనిపోతుండడంతో పర్యావరణంలో పిట్టలతో పాటు పక్షుల సంఖ్య తగ్గిపోతున్నాయని ఆయన తెలిపారు. పక్షులు,పిట్టలు పంట పొలాల్లో పంటలను పాడు చేసే కీటకాలను తినడం వల్ల మన పంటలు సక్రమంగా పెరిగి దిగుబడి వస్తాయని ఆయన తెలిపారు. పక్షుల కిల కిలా రాగాలు ఆనందాన్ని, సంతోషం కలిగించే విధంగా చేస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మట్టి చిప్పలను అటవీ క్షేత్ర అధికారి అందజేశారు. మట్టి చిప్పలలో విద్యార్థులు పాఠశాల ఆవరణలో క్రమం తప్పకుండా నీరు పోసే విధంగా చేసినట్లయితే పక్షులకు దాహార్తిని తీర్చినవారమవుతామని విద్యార్థులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్షేత్ర అధికారులు గౌరీశంకర్, ప్రవీణ్ నాయక్, శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ ఐనాలసైదులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

లక్ష్మణ చాంద మార్చి 20,సూర్య మేజర్ న్యూస్: మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజు ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మేడినారా గౌడ్, జి. అంజా గౌడ్, జి. గంగాధర్ గౌడ్, పి. రాజేశ్వర్ గౌడ్, అధ్యక్షులు కే. వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు దమ్మనేని బాబు గౌడ్, కోశాధికారి కే. రాజా గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆర్. విట్టల్ గౌడ్ సంయుక్త కార్యదర్శి యస్. రవీందర్ గౌడ్ సలహా దారులుగా డి. రమణ గౌడ్,నాగుల లింబా గౌడ్, యం. సంతోష్ గౌడ్, యస్. నర్సాగౌడ్, పై. దశ గౌడ్ నియమితులయ్యారు.



## పోలింగ్ కేంద్రాలలో
# పూర్తి సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో గల గంగాపూర్ లో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్.పి. సురేష్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలోని 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి మంది బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో 9 స్టాటిక్ సర్వేయలన్స్ టీంలు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 9 వీడియో సర్వేయలన్స్ టీంలు, 2 వీడియో పరిశీలన బృందాలు, 8 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు, 2 అకౌంటింగ్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోక్ సభ ఎన్నికల కార్యచరణ ప్రకారం జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సమీకృత కంట్రోల్ రూమ్, జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగ ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన మూత్రశాలలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, వయోవృద్ధుల కొరకు వారు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్




**మంచిర్యాల,మార్చి20, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ,శిశు, వయోవృద్ధులు,ఉద్యాంగుల సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్యతో కలిసి అంగన్వాడీ సూపర్వైజర్లు.టీచర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జంగన్వాడీ కేంద్రాల పరిధిలో పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా పిల్లలు, గర్భిణులు, కిశోర బాబిదలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు.3 సం.ల లోపు పిల్లలకు అవసరమైన బియ్యం, పప్పులు, గ్రుడ్లు వారి ఇంటికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ అనుపత్రులలో నమోదు చేసుకోవడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ సమయానుసారంగా అవసరమైన పరీక్షలు వేయించుకునేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువు, ఎత్తు, కొలతలు, మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎదుగుదల తక్కువగా, అతి తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పౌష్టికాహారం, మందులను సకాలంలో అందిస్తూ మామూలు పిల్లల స్థితికి వచ్చే వరకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పిల్లల ఎదుగుదలపై పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లు,సూపర్వైజర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి రోజు పిల్లలకు ఆహారం అందించే సమయంలో ఫోటోలు తీసుకొని ఆన్లైన్లో నమోదు చేయాలని,పిల్లలు కథల పుస్తకాలు, పాటలు, గ్రూప్ యాక్టివిటీస్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలు 4 నెలల పురోగతి నివేదికలు రూపొందించాలని, జిల్లాలోని అంగవవాడీల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి 25 అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చడం జరుగుతుందని, ఆయా కేంద్రాలకు అవసరమైన పదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాజెక్టుకు చెందిన అంగన్వాడీ కేంద్రాలు పురోగతిలో ముందుండే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ అరుణకు ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, అంగన్వాడీ అధికారులు, టీచర్లు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ప్రాజెక్టు సి.డి.పి.ఓ. ఎ.విజయలక్ష్మి, అంగన్వాడీ కేంద్రాల సూపర్వైజర్లు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### - తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణపురం మహేష్, పర్వతి రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఫెడరేషన్ ఆధ్వర్యంలో



జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే,డిపిఆర్ఓ సంపత్‌లను సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు సురేందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నీలి సతీష్, ఇతర కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జర్నలిస్టులకు ఇళ్ల సలాలు మంజూరు చేయలేదని, దీనివల్ల అనేక మంది పేద జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ ముగిసిన తర్వాత జర్నలిస్టులతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కృష్ణ మోహన్ గౌడ్, సభ్యులు నాగేందర్, ఎండి ఇసాక్,విష్ణుగౌడ్,జలీల్,దాసరిలక్ష్మణ్,సంతోష్,సదాశివ్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న తోటి
# ఆటో డ్రైవర్‌కి చేయూత

**బోథ్ మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రం లోని ఆటో యూనియన్ వారు తమ ఉదారత చాటుకోనీ ఆదర్శంగా నిలిచారు. వివరాలకు వెళ్తే బోథ్ పట్టణ కేంద్రం కి చెందిన మారుతి అనే ఆటో డ్రైవర్ వికలాంగుడు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నడు. అతని కాలు శాస్త్ర చికిత్సచేయడంతో కదలలేని పరిస్థితి. ఆరోగ్యం సహకరించకపోవడం తో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో కుటుంబ పోషణ కష్టం అవ్వడం తో తోటి ఆటో డ్రైవర్ లు తనకు మేము ఉన్నం అంటూ 5000 రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్య అవసర సరుకులు అందజేశారు వీరిని చూసి ఆటో యూనియన్ కి పలువురు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ సంఘ నాయకులు,డ్రైవర్ లు పాల్గొన్నారు



## బిజెపిలో చేరిన పలువురు టిఆర్ఎస్ నాయకులు

**బోథ్ మార్చ్ 20సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల, బోథ్ నియోజక వర్గ టిఆర్ఎస్ ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గోడం నగేష్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అర్జున్ ముండా సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్బంగ మాట్లాడుతూ మోడీ పాలనకు ఆకర్షితులై, దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలని కోరికతో బిజెపి పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమములో బీజేపీ జిల్లా అధ్యక్షులు,అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్,అదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమైనది

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఎస్. పి. సురేష్ కుమార్ తో కలిసి నోడల్ అధికారులతో ఎన్నికల విధులు, నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో 001-సిర్పూర్ లో 320 పోలింగ్ కేంద్రాలు, 005-ఆసిఫాబాద్ లో 356 పోలింగ్ కేంద్రాలు ఉండగా సహాయక పోలింగ్ కేంద్రాలతో మొత్తంగా 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఎం.సి.ఎం.సి., కంట్రోల్ రూమ్, ఖర్చుల పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులతో పాటు అదనపు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. మ్యాన్‌పవర్ నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, రాండమైజేషన్, ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించాలని, శిక్షణ నిర్వహణలో భాగంగా ఎన్నికల కార్యకలాపాలలో పాల్గొనే అధికారుల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, వేదికల ఏర్పాట్లు, సామాగ్రి పంపిణీ, రాజకీయ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సామాగ్రి నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి ఫారములు, బ్యాలెట్ పత్రాలు, చెరగని ఇంక్, ఇతర ఎన్నికల సామాగ్రి సేకరణ, పంపిణీ చేయాలని, రవాణా నిర్వహణలో భాగంగా ఎన్నికలలో ఉపయోగించవలసిన అన్ని రకాల రవాణా అవసరాలు, లభ్యత, కొరత ఏర్పడినప్పుడు ఇతర జిల్లాల నుండి సర్దుబాటు, జిల్లాలో కేటాయింపు చర్యలు తీసుకోవాలని, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీలో భాగంగా సైబర్ సెక్యూరిటీ నిబంధనలకు అనుగుణంగా జిల్లా వెబ్‌సైట్ నవీకరణ, సి.ఐ.టి. పనితీరు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పర్యవేక్షణ, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు, సాంకేతిక మద్దతు అందించడం జరుగుతుందని, స్వీప్‌లో భాగంగా ప్రణాళికను ఖరారు చేసే బాధ్యత, సర్వే, ఓటర్ల నమోదును పెంచే మార్గాలను రూపొందించడం, ఎన్నికల ముందు, తరువాత స్వీప్ డాక్యుమెంట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, జిల్లా రక్షణ ప్రణాళికలో భాగంగా రోజు వారిగా రక్షణ చర్యల నివేదిక, బలగాల కేటాయింపు, శిక్షణ, బస, రవాణా, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల అంచనా, రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ.వి.ఎం. నిర్వహణలో భాగంగా ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్ల లభ్యత, పంపిణీ, మొదటి స్థాయి తనిఖీ, రాండమైజేషన్ వంటి వివిధ కార్యకలాపాల కోసం కార్యచరణ రూపకల్పన చేయడం జరుగుతుందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, మీడియా మొదలైన వాటి కార్యకలాపాలపై ప్రతి రోజు నివేదికను రూపొందించడం, సి-విజిల్ ద్వారా ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, ఖర్చుల పర్యవేక్షణలో భాగంగా రాజకీయ పార్టీల అభ్యర్థుల వ్యయ పర్యవేక్షణ, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల వ్యయ పర్యవేక్షణపై శిక్షణ, జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, ఇతర నోడల్ అధికారుల సమన్వయంతో నివేదికలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ / డమ్మీ బ్యాలెట్ షీట్ / బ్రెయిలీ బ్యాలెట్ ముద్రణ, ప్రింటింగ్ ప్రెస్, అసెంబ్లీ నియోజకవర్గాలలో పంపిణీ సంబంధిత అంశాల పర్యవేక్షణ, మీడియా, సోషల్ మీడియా నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సమాచారం, పత్రికా ప్రకటనలు, ప్రెస్ సమావేశాల ఏర్పాట్లు, పత్రికా కత్తిరింపుల సమర్పణ, మీడియాతో సమాచార మార్పిడి, రోజు వారి నివేదికల నిర్వహణ, పెయిడ్ న్యూస్ కేసుల సమీక్ష, సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనికేషన్ ప్లాన్, దివ్యాంగుల సౌకర్యాల నిర్వహణలో భాగంగా జిల్లా కమ్యూనికేషన్ కార్యచరణ సిద్ధం చేసి భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం, పోలింగ్ పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాలలో కమ్యూనికేషన్ ఏర్పాట్లు, వయోవృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్టోరల్ రోల్ నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా సవరణ, జాబితా నిర్వహణ, ఎపిక్ కార్డుల తయారీ, ముద్రణ, పంపిణీ చేయడం జరుగుతుందని, ఫిర్యాదుల పరిష్కారం, ఓటర్ హెల్ప్‌లైన్ నిర్వహణలో భాగంగా నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, జిల్లాలోని ఓటరు హెల్ప్‌లైన్ 1950 నిర్వహణ చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం. 08733-279033 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో నియమించబడిన సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులకు సంబంధించి అన్ని విషయాల కొరకు జిల్లా స్థాయి సమన్వయకర్తలు, అధికారుల జాబితాను అందించడంతో పాటు వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారుల సమన్వయం, లైజన్ అధికారుల ఏర్పాటు, రీడింగ్ సామాగ్రి,రవాణా,భద్రత టెలిఫోన్ కనెక్టివిటీ, కంప్యూటర్లు, ప్రింటర్లు మొదలైన అంశాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించబడిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలి

## - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు టౌన్,మార్చి20,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రతి ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలిపారు. బుధవారం జిల్లా పాలనాధికారి ప్రింటింగ్ ప్రెస్ ఫ్లెక్సీ యజమానులతో తన చాంబర్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రతి ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రచార సామాగ్రి ప్రింటింగ్ చేసేటప్పుడు పాటించవలసిన నియమాలపై అవగాహన కల్పించారు ప్రచారం కొరకు ఇచ్చే కరపత్రాలు గోడ ప్రతులు ఫ్లెక్సీల పై ప్రచారం ఇచ్చే



వారి వివరాలు నిర్ణీత ప్రొఫార్మా లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు ప్రింటింగ్ ప్రెస్ వారు సైతం ప్రచారం ఇచ్చే వారి పూర్తి వివరాలు దరఖాస్తు ఫారంలో తీసుకొని తన వద్ద భద్రంగా రికార్డు చేసుకోవాలని సూచించారు ప్రింటింగ్ ప్రెస్ సంబంధిత ప్రచారానికి సంబంధించి ఎన్ని కాపీలు ప్రింట్ చేశారు అందుకు ఎన్ని రూపాయలు ఖర్చయ్యాయి అనే వివరాలు ఎప్పటికప్పుడు జిల్లా వ్యయ కమిటీకి అందజేయడం జరుగుతుందని, ప్రతి కర పత్రం పోస్టర్ పై సంబంధిత ప్రింటింగ్ ప్రెస్ పేరు తేది బిల్లు క్రమ సంఖ్య ఎన్ని కాపీలు ముద్రించారు అనే పూర్తి వివరాలు ఉండాలని ఆదేశించారు ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.

# అక్రమంగా నగదు తరలిస్తే చర్యలు - రూరల్ సీఐ



**బెల్లంపల్లి టౌన్, మార్చి 20 సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పరిమితికి మించి అక్రమంగా నగదు తరలిస్తే చర్యలు తప్పవని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ అన్నారు. బెల్లంపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రూ. 50 వేలు పరిమితికి మించి డబ్బులు తీసుకెళ్లద్దని సూచించారు. పరిమితికి మించి డబ్బులు తీసుకొస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్ని కరెక్ట్‌గా ఉండాలని అన్ని నిబంధనల ప్రకారంగా అందరూ నడుచుకోవాలని ఎలక్షన్ కోడ్ ఉన్నంతకాలం తప్పకుండా నిబంధనకు లోబడి అందరూ నడుచుకోవాలని వారు అన్నారు. ఈ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధికార నగదును పట్టుకున్న పోలీస్ సిబ్బంది

**భైంసా,మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్**




భైంసా పట్టణంలోని భోకర్ చౌరస్తా వద్ద బుధవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముధోల్ గ్రామానికి చెందిన ప్రేమ్ లక్ష్మణ్ అనే వ్యక్తి ముధోల్ నుంచి భైంసా వస్తుండగా అతని దగ్గర అనాధికారంగా ఉన్నటువంటి 1,20,000 రూపాయలను భైంసా పట్టణ ఎస్సై ఎండి గౌస్,పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు.

# .మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని డిసిసి అధ్యక్షుడు కూచడి శ్రీహరి రావు బుధవారం ఎన్నుకున్నారు. నిర్మల్ మండలం అధ్యక్షుడిగా వేణు గోపాల్, జనరల్ సెక్రెటరీగా సుభాష్, వైస్ ప్రెసిడెంట్ కోట రాజేందర్, రాజేందర్, జాయింట్ సెక్రెటరీ సురేష్, సెక్రెటరీ గుమ్ముల రవి, సెక్రెటరీ గొర్ల శేఖర్, తదితరులను ఎన్నుకున్నారు.



## వేసవి సమస్యల పరిష్కారం, తక్షణ చర్యలు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**





వేసవికాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులతో వేసవినేపథ్యంలో చేపట్టవలసిన చర్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి నేపథ్యంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో గ్రామా, వార్డు సభలు నిర్వహించి ఎండల తీవ్రత, తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అలాగే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యకూడళ్ళు, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో ఉచిత ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాల ముఖ్య కూడళ్లలో ఎండ తీవ్రత నుండి రక్షణ, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా రూపొందించిన ఆడియోను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వడదెబ్బకు గురైన వారికి సూచించాల్సిన జాగ్రత్తలపై ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్లకు, హెల్త్ సూపర్వైజర్ లకు శిక్షణలు అందించాలని అన్నారు. పని ప్రదేశాలలో కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా బస్ స్టాండులు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రదేశాలు, కార్యాలయాలు, దేవాలయాలు వంటి ప్రదేశాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత తాగునీటి సౌకర్యం, చలివేంద్రం ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ త్రాగునీరు ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి సమస్యల పరిష్కారం, తక్షణ సహాయం కోసం ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ – 6305646600 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. అలాగే వేసవిలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాలలో జంతువులకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అటవీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, జిల్లా వైద్యశాఖ అధికారి ధన్ రాజ్, జిల్లా పరిషత్ సీ.ఈ.వో గోవింద్, తహసీల్దార్లు, ఎం.పీ.డీ.వో లు, మున్సిపల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ

**బెల్లంపల్లి టౌన్, మార్చి 20 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి, విద్యార్థి జీవితం గొప్ప వరం డిగ్రీ విద్యార్థి జీవితం భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి గొప్ప వరం లాంటిదని ఏసీపీ రవికుమార్ అన్నారు. బెల్లంపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, అన్ని రకాల విద్య సంబంధిత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థి దశలో అన్ని నేర్చుకొని దేశానికి వెన్నుముకగా విద్యార్థులు ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో,ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత కారణంగా గ్రామాలలో నీటి సమస్యలు ఏర్పడకుండా తక్షణచర్యలు చేపట్టాలి

### - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ ప్రతినిధి మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**





ఎండల తీవ్రత కారణంగా గ్రామాలలో నీటి సమస్యలు ఏర్పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో పనిచేయని బోర్ వెల్స్, చేతిపంపులకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. నీటిసమస్య అధికంగా ఉన్న గ్రామాలూ, ఇతర ప్రదేశాలలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పని దినాలు కల్పించాలని ఆదేశించారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, గ్రామాలలో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీల నిర్మాణాలు వెంటనే పూర్తీ చేయాలనీ ఆదేశించారు. నర్సరీలోనీ మొక్కలను సంరక్షించాలని, ప్రతి రోజు నీరందించాలని, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. పారిశుద్యం, ప్రభుత్వ కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఓ విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పక్షుల దాహార్తిని తీరుస్తున్న విద్యార్థులు

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని అర్బన్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పక్షుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చారు. మండు వేసవిలో తాగునీరు దొరకగా అల్లాడిపోతున్న పక్షులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. వృధాగా పారేసే వాటర్ బాటిళ్లను అందంగా తయారు చేసి వాటిలో నీరు పోసి చెట్టు కొమ్మలపై ఉంచారు. నీటి తొట్టెలను ఏర్పాటు చేసిన విద్యార్థులను బయో సైన్స్ ఉపాధ్యాయురాలు శైలజ, ఎస్ ఓ సుజాత అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

**నిర్మల్ ప్రతినిధి మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అందరూ పాటుపడాలని డిసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు అన్నారు. బుధవారం మామడలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణ కేంద్రంలోని పలు పాఠశాల్లో బుధవారం అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రకృతిలో భాగమైన పిచ్చుకలు నేడు అంతరించిపోతున్నాయన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల్లో పకడ్బందీ విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కేసుల విచారణలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

## తప్పిపోయిన బాలికకు సఖి కేంద్రంలో ఆశ్రయం కల్పించి తల్లిదండ్రులకు అప్పగింత

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

ఉత్తరప్రదేశ్ లోని బలియా గ్రామానికి చెందిన సంజన చౌబే అనే అమ్మాయి తప్పిపోయి జిల్లాలోని కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి దొరకగా సఖి కేంద్రంలో ఆశ్రయం కల్పించి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ–కుట్నూరు ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్త, ఎస్. పి. సురేష్ కుమార్ తో కలిసి అమ్మాయి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు, గృహహింస, ఈవ్ టీజింగ్ బాధిత బాలికలు, యువతులు, మహిళలకు సఖి కేంద్రంలో ఆశ్రయం కల్పించి అవసరమైన న్యాయ సేవలు అందించడం జరుగుతుందని, సఖి కేంద్రంలో న్యాయ, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో మహిళలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో తప్పిపోయిన బాలికకు 17 నుండి 20వ తేదీ వరకు ఆశ్రయం, కౌన్సిలింగ్ తో పాటు వైద్య సేవలు, భోజన వసతి కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం సహాయ సంచారం మమత, కౌన్సిలర్ సుమలత, శ్రీనిధి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ హస్గుల్ గ్రామంలో కొనసాగుతున్న మురికి కాలువల నిర్మాణాలు

**భైంసా,మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్**

ఎన్.ఆర్.ఈ.జీ.ఏస్.నిధులతో న్యు హస్గుల్ గ్రామంలో 3 లక్షల నిధులతో మురికి కాలువల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ ప్రకాష్ జెటేకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధుల మంజూరుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పాటిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్.**

ఎంపీడీవో దేవేందర్ రెడ్డి మండల పంచాయతీ అధికారి/సెక్టార్ అధికారి శ్రీపతి బాపురావు వేమనపల్లి మండలంలోని నీల్వాయి ,కేతనపల్లి మరియు ముల్కలపేటలో గల పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోలింగ్ కేంద్రాల్లో గల ర్యాంప్, టాయిలెట్ సౌకర్యం, ఫర్నిచర్, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ,పోలీస్ అధికారి ఆనంద్ పాల్,పంచాయతీ కార్యదర్శులు అశోక్, జాఫర్, సురేష్పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేసవి ఆరంభంలోనే తాగునీటి కష్టాలు

**నిర్మల్ ప్రతినిధి మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

వేసవి కాలం ప్రారంభం కాకముందే గ్రామాలలో పట్టణాలలో తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. దీంతో నీటి ట్యాంకర్లతో సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, పెంబి మండలాలలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. గ్రామాలలో తాగునీటి కోసం ఎడ్ల బండిపై ఎండను సైతం లెక్కచేయకుండా వాగు వద్ద నుంచి తెచ్చుకుంటున్నారు. పూర్తిస్థాయిలో ఇబ్బంది రాకముందే తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎలక్షన్ కోడ్ ఉన్నందున ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేయరాదు..సీఐ అల్లం నరేందర్



**లక్షట్ పేట,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మోదల ,ఇటిక్యాల ,పోతేపల్లి,గుల్లకోట ,సూరారం ,మిట్టపల్లి గ్రామాలకు చెందిన రైతుల యొక్క పొలాల గుండా నేషనల్ హైవే 63 వెళుతున్న కారణంగా భూములు కోల్పోతున్న రైతులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా ఎలక్షన్ కోడ్ అదేవిధంగా పదో తరగతి పరీక్షలు దృష్ట్యా సాధారణ ప్రజలకు . విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఈ ఆరు గ్రామాలకు సంబంధించిన భూములు కోల్పోయిన కొందరు ముఖ్య రైతులతో పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటుచేసి . సీఐ అల్లం నరేందర్, ఎస్సై చంద్రకుమార్ వారితో రోడ్ల పైన ఎలాంటి నిరసన కార్యక్రమాలు గాని ధర్నాలు గాని చేపట్టవద్దని, వారు చేసే నిరసన కార్యక్రమాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో. రైతులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వీప్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### - యాసంగి -2024 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలి - అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

యాసంగి -2024 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వరి ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ పై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో 203 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన తర్వాతే రైతులకు ధాన్యం బస్తాలు పంపిణీ చేయాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు వరి రేట్లు, ఇతర సమాచరం తెలియజేసెలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం సిస్టమాటిక్ ఓవర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పర్టిసిపేషన్ (స్వీప్) ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల పై సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటర్లకు అవగాహనా కల్పించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వీప్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీ.ఆర్. డీ.వో విజయలక్ష్మి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని నందిత, మార్కెటింగ్ ఏ.డీ.ఎం అశ్వక్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అడెల్లి పోచమ్మ సన్నిధిలో చీరలకు వేలం



**సారంగాపూర్ మార్చి 20 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్,నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మహా అడెల్లి పోచమ్మ అమ్మవారి సన్నిధిలో బుధవారం వేలం నిర్వహించారు. ఏడాది పాటు ఆలయానికి వివిధ రకాల వస్తువుల సరఫరా, విక్రయాలకు సంబంధించి వేలం పాటలు నిర్వహించారు. అందులో చీరలు, రవికలు అమ్ముకొనే హక్కును రూ4.80 లక్షలకు వెంకటరమణ జామ్, అలాగే ఒడి బియ్యంకి 2.20 రూ లక్షలకు లక్ష్మణ్ అడెల్లి ఇతర ఇతర వస్తువులు విక్రయించే హక్కు రూ78 వేలు రజాక్ నిర్మల్ దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 1.21 లక్షలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రంగు రవి కిషన్, సీనియర్ అసిస్టెంట్ రమణారావు, భూమయ్య,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మా ఊరు సేవా సంఘం సేవలు అభినందనీయం

### - టిపిసిసి సభ్యుడు నూకల రమేష్



**మందమర్రి టౌన్, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్.**

మా ఊరు సేవా సంఘం వారు సేవా భావంతో పేదలకు సేవ చేయడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోనే ఊరు మందమర్రి గ్రామంలో బుధవారం మా ఊరు సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ హాజరై 35 మంది నిరు పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం, రాజన్న లు మాట్లాడుతూ ప్రతి మాసం మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిరు పేదలను గుర్తించి, వారికి సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. నేడు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించిన మంచిర్యాల అటవీ శాఖలో పదవి విరమణ పొందిన అధికారి కనుకుంట్ల మల్లయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైన దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎండీ ముజాహిద్, గిరి, పాలమాకుల భీంసేన్, పెద్ది భార్గవ్, మేసినేని అరుణ్, పల్లె మహేందర్, పృథ్వీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రంలో ఇబ్బందులు

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకం అమలులో భాగంగా నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు బుధవారం ఉదయం 10 గంటలకు తమ దరఖాస్తులను సమర్పించేందుకు ఆఫీసుకు వచ్చారు. ఆన్ లైన్లో సాంకేతిక సమస్య తలెత్తడంతో గంటల తరబడి క్యూలో పడి గాపులు కాస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాసంస్థలు

**మందమర్రి టౌన్, మార్చి 19, సూర్య మేజర్ న్యూస్.**

తరగతులు నిర్వహించకుండా విద్యార్థుల జీవితంతో చెలగాటమాడుతున్న మంచిర్యాలకు చెందిన వివేకానంద పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం పై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతూ కళాశాల విద్యార్థులు ఉద్యమించారు. కళాశాలలో భాగస్వామ్యమైన కరస్పాండెంట్ సిద్దయ్య కు చెందిన మందమర్రిలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం కళాశాల విద్యార్థులు తమకు న్యాయం చేయాలని కోరుతూ పాఠశాల ఎదుట నినాదం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రానున్న నెలలో తమకు సెమిస్టర్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో, గత మూడు నెలలుగా తమకు ఎలాంటి తరగతులు నిర్వహించడం లేదని,కళాశాలను సైతం మూసివేస్తున్నామని తెలుపడంతో తమ భవిష్యత్తు అగమ్యగోచరంగ మారిందని, ఈ పరిస్థితుల్లో తాము ఇతర కళాశాలలో చేరలేని పరిస్థితిలో ఉన్నామని, కళాశాలను యధావిధిగా నిర్వహిస్తూ, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందన కరువైందని తమ అవేదన వ్యక్తం చేశారు. ఇట్టి సమస్యపై కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారి నుండి ఎటువంటి సమాధానం లేదని, చారవనిలో సంప్రదించినప్పటికి కూడా స్పందన లేదని తెలిపారు. ఈ విషయమై కళాశాల మేనేజ్మెంట్ లో ఒకరైన లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సిద్దయ్య ను కలిసేందుకు వచ్చామని తెలిపారు. మర్యాదగా, గౌరవంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, కరస్పాండెంట్ రమలను సంప్రదించగా మంచిర్యాల కళాశాలకు మాకు ఎటువంటి సంబంధం లేదని విద్యార్థులమని చూడకుండా,తాము ఎంత మర్యాదగా మాట్లాడిన ఆమె మాత్రం తమపై దురుసుగా మాట్లాడటం తోపాటు తమను పాఠశాల ఆవరణ నుండి వెళ్లిపోవాలని,లేని పక్షంలో కేసు నమోదు చేయిస్తామని, బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, తమకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ విషయమై పాఠశాల కరస్పాండెంట్ సిద్దయ్యను వివరణ కోరగా ఆయన ముందుగా నాకు కళాశాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుపుతూనే, తనతో పాటు ఐదుగురు భాగస్వామ్యులు ఉన్నారని ఇక్కడ ఆందోళన చేసినట్లు అక్కడ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తాను ఆ కళాశాలకు వెళ్లలేదని, కళాశాల ఇబ్బందుల్లో ఉండగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాల కమిటీలో ఒక్కరైనా నర్సింగరావు పిలుపు మేరకు కొన్ని నెలల క్రితం కళాశాలకు వెళ్ళాగా, మరల గత మూడు నెలల నుండి తాను వెళ్లడం లేదని వివరించారు. పాఠశాల కమిటీలో తనకు ఎలాంటి బాధ్యతలు లేవని, కనీసం తాను కళాశాల కమిటీ సభ్యుడిని సైతం కానని, అలాంటప్పుడు కళాశాలకు తనకేం సంబంధమని, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఏమన్నా ఇబ్బందులు ఉంటే చట్టరీత్యా ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థులు తెలిసి తెలియక తనపై ఆరోపణలు చేస్తూ పాఠశాలకు రావడం జరిగిందన్నారు. ఇదే విధంగా తనపై, తన పాఠశాల పై ఆరోపణలు చేస్తే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కళాశాలకు రావాల్సిన స్కాలర్షిప్ బకాయిలు రాకపోవడంతోనే కళాశాలను కొనసాగించలేని పరిస్థితి నెలకొందని. ఈ విషయమై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ వద్ద ఆందోళన నిర్వహించాల్సిందిగా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల భవనానికి అద్దె చెల్లించలేదని, సదరు భవన యజమాన్యం భవనాన్ని ఖాళీ చేయాలంటున్నారని, అదేవిధంగా ఫ్యాకల్టీకి జీతాలు సైతం చెల్లించడం లేదని, ఈ విషయమై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గానీ, కళాశాల భవనం వద్ద కానీ ఆందోళన చేయాలని సూచించడం గమనార్హం.

